నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com

అల్జాపూర్ శివారులో చిరుతపులి ఆనవాళ్లు


పాదముద్రలు గుర్తిస్తున్న ఫారెస్ట్ అధికారులు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని యంచ గ్రామపంచాయతీ అల్జాపూర్ శివారు చెరువు కట్టపై చిరుత పులి పాదముద్రలు సోమవారం కనిపించడంతో అటవీ శాఖ అధికారులు పరిశీలించారు. గ్రామస్తుల సమాచారం మేరకు ఫారెస్ట్ సెక్షన్ అధికారి జహుర్ హుల్ హక్ చిరుత పులి పాదముద్రలను పరిశీలించి గుర్తించారు. అల్జాపూర్ చెరువు సమీపంలో కనిపించడంతో దాహం తీర్చుకునేందుకు వచ్చి తిరిగి వెళ్లినట్లు తెలిపారు. గ్రామస్తులు భయాందోళనకు గురి కావద్దని అటువైపు రాత్రి వెళ్లవద్దని సూచించారు. చిరుత పులి గుర్తించిన పాద ముద్రల సమాచారాన్ని ఉన్నత అధికారులకు నివేదిక పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట బీట్ అధికారి సుధీర్, గ్రామస్తులు ఉన్నారు.

జిల్లా గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దయానంద్, జిల్లా పరిషత్ సీఈవో చంద్ర నాయక్ పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యాక్షన్ ప్లాన్‌తో ముందుకు

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేదిలేదు
- మహిళల రక్షణకు ప్రాధాన్యత
- అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా మట్కా పేకాట, సైబర్ నేరాలపై ఫోకస్
- నిజామాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన సాయిచైతన్య


నిజామాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరిస్తున్న సాయిచైతన్య


మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసిన సీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని నూతన సీపీ సాయి చైతన్య అన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పర్యవేక్షణకు, క్రైమ్ రేట్ తగ్గించేం దుకు యాక్షన్‌ప్లాన్‌తో ముందుకు వెళ్తామని పునరుద్ఘాటిం చారు. నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య సోమవారం పోలీస్ కమిషనరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు నిజామాబాద్ సీపీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇస్తానని తెలిపారు.

అక్రమ ఇసుక రవాణా, గంజాయి, మట్కా, పేకాట, అక్రమ దందాలు, ప్రజలకు ఇబ్బంది కలిగించే కార్యకలాపాలపై, సైబర్ నేరాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. సీసీ కెమెరాలు పునరుద్ధరణకి కృషి చేస్తానన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు వెళ్లి వారి ఉచ్చులో చిక్కుకొని మోసాలకు గురికా వద్దన్నారు. డ్రగ్స్‌కు, మత్తుకు బానిస కాకుండా యువత తమ బంగారు బాటకు అడుగులు వేయాలని సూచించారు.

పోలీసుల సివిల్ పంచాయతీల దృష్ట్యా అరికట్టేందుకు హైదరాబాద్ తరహాలో పటిష్టమైన చర్యలు చేపడతానన్నారు. నేరాల నియంత్రణకు ప్రజల సహకారంతో నియంత్రించేందుకు కృషి చేస్తూ సంబంధిత సిబ్బందికి సూచనలిస్తూ ముందుకు వెళ్తానన్నారు. ప్రస్తుతం హెూలీ, రంజాన్ పండగల నేపథ్యంలో ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్, ఆన్ లైన్ బెట్టింగ్ కు వ్యసనపరులపై బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్, బెట్టింగ్ కట్టడికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామని వెల్లడించారు.

ప్రజల సేవలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాల్ చేయాలని విజ్ఞప్తి చేసారు. సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, అర్బన్, రురల్ అని తేడా లేకుండా అమాయకులు మోసపోతున్నారని, సైబర్ నేరాల నివారణకు పోలీస్ శాఖ తరపున అవగహన కార్యక్రమాలు మరింత పెంచుతామని తెలిపారు.

2016 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి సాయి చైతన్య.. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) బెనారస్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌ను అభ్యసించారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా విధులు నిర్వహిస్తూ.. ప్రస్తుతం నిజామాబాద్ సీపీగా బదిలై బాధ్యతలు స్వీకరించారు. గతంలో కాటారం, ములుగు ఏఎస్పీగా, వరంగల్ కమిషనరేట్ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ అదనపు డీసీపీగా, హైదరాబాద్ కమిషనరేట్ సౌత్ జోన్ డీసీపీగా పని చేశారు. ములుగు ఏఎస్పీగా ఉన్నప్పుడు తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిజామాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యం

- కామారెడ్డి ఎస్పీగా యం.రాజేష్ చంద్ర బాధ్యతలు స్వీకరణ



నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ.. ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా యం.రాజేష్ చంద్ర అన్నారు. సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి, అభినందనలు తెలిపారు.

పట్టణ పోలీస్ స్టేషను సందర్శించిన నూతన ఎస్పీ

కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారిగా భాద్యతలు తీసుకున్న జిల్లా రాజేష్ చంద్ర, పట్టణ పోలీస్ స్టేషన్‌ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, స్టేషన్ పరిధిలో నేరాలు జరుగుతున్న తీరు, ఫిర్యాదు దారులతో ప్రవర్తించే విధానం, పోలీస్ స్టేషన్ ఆవరణను, కమాండ్ కంట్రోల్ రూం నీ, సమస్యాత్మక, ముఖ్యమైన ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసుల పనితీరును మెరుగుపరుచుటకొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియచేశారు. పట్టణంలోని ముఖమైన ప్రాంతాలను ఏఎస్పీ చైతన్య రెడ్డితో కలిసి పరిశీలించారు.


నిజామాబాద్ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న పసుపు రైతులు

రోడ్డెక్కిన పసుపు రైతులు

- కనీస ధర పదివేలు కూడా రావట్లేదని ఆవేదన
- 'పసుపు బోర్డు' పట్టించుకోవడం లేదని మండిపాటు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


బారులు తీరిన బస్సులు

పసుపు రైతులు రోడ్డెక్కారు. మార్కెట్‌కు పంట పోటెత్తడంతో అదునుగా భావించిన వ్యాపారులు.. కొర్రీలు పెడుతూ అమాంతం ధర తగ్గించి కొనుగోలు చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. వారు చెప్పిన ధరకు పంట ఇవ్వట్లేదని నాలుగు రోజులుగా కొనుగోలు నిలిపివేసినట్టు వాపోయారు. నిజామాబాద్ బస్టాండ్ ఎదుట సోమవారం పసుపు రైతులు రాస్తారోకో చేపట్టి జై జవాన్.. జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. రైతులకు న్యాయం చేయండి, రైతులను పట్టించుకోండి దళారులు మోసాలు నుండి కాపాడండి అంటు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పసుపు బోర్డు ఏర్పాటు చేసి బోర్డు చైర్మన్‌ను జిల్లా వాసికే అప్పగించినా ఎవరూ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రైతుల రాస్తారోకోతో ఇరువైపులా పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సుమారు గంట సైపు రైతులు బైటాయించారు. సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి రైతులను సముదాయించగా.. కలెక్టర్ వస్తేనే ఆందోళన విరమిస్తామని భీష్మించు కూర్చున్నారు. పోలీసుల సమాచారంతో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ వచ్చి రైతులతో మాట్లాడారు. అనంతరం రైతులతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీని సందర్శించి పసుపు ఏ విధంగా ఉందో పరిశీలించారు. నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో..



రైతులతో కలిసి మార్కెట్ యార్డులో పసుపు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్.. కమీషన్ ఏజెంట్లు, రైతులతో కలిసి చర్చలు

జిల్లా పంచాయతీ అధికారుల బదిలీ.. బాధ్యతలు స్వీకరణ

- నిజామాబాద్‌కు డి.శ్రీనివాస్‌రావు
- కామారెడ్డికి మురళి



నిజామాబాద్ డీపీవో శ్రీనివాస్‌రావు.. కామారెడ్డి డీపీవోగా మురళి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కామారెడ్డి

నిజామాబాద్, కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారులు (డీపీవోలు) బదిలీ అయ్యారు. నిజామాబాద్ డీపీవోగా డి.శ్రీనివాస్‌రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కామారెడ్డి జిల్లాలో రెండు సంవత్సరాల పది నెలల పాటు పని చేశారు. కాగా ఇక్కడ ఇన్‌చార్జి డీపీవోగా పని చేసిన శ్రీనివాస్ నిజామాబాద్ డివిజన్ డీఎల్‌పీవోగా తన సొంత విధుల్లోకి చేరారు. బోధన్ డివిజన్ పంచాయతీ అధికారిగా ఎస్.నాగరాజు బాధ్యతలు చేపట్టారు.

ఇక కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిగా కే మురళి పదవి బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ నుండి మురళి బదిలీపై కామారెడ్డి జిల్లాకు వచ్చారు.

ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి/రామారెడ్డి

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించగా.. జిల్లాలోని 38 కేంద్రాలలో 8072 మంది విద్యార్థులకు గాను 7921 మంది విద్యార్థులు హాజరు కాగా, 151 మంది గైర్హాజరు అయినట్టు తెలిపారు. ఇందులో 6792 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 6683 మంది హాజరు అయ్యారని, 109 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 1280 మందికి గాను 1238 మంది హాజరు కాగా 42 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు.

రామారెడ్డి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 137 మంది విద్యార్థులకు గాను 136 మంది విద్యార్థులు హాజరై ఒక విద్యార్థి గైహాజరైనట్లు పరీక్షా కేంద్ర నిర్వాహకులు రమేష్ తెలిపారు.

అంగన్‌వాడీ సెంటర్‌ల కిరాయి కూరగాయల బిల్లులు చెల్లించాలి

- అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
- యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.రమేష్ బాబు డిమాండ్


వినతిపత్రాన్ని అందజేస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్‌వాడీ ఉద్యోగుల స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.రమేష్ బాబు డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది నెలలుగా అంగన్‌వాడీ సెంటర్ కిరాయిలు, కూరగాయల బిల్లులు ఇవ్వకపోవడంతో అంగన్వాడీ ఉద్యోగులపైన వేతనాల నుంచి ఖర్చులు పెట్టుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. అదేవిధంగా బోధన్ ప్రాజెక్టులో, ఇతర కొన్ని ప్రాజెక్టులు నాలుగు సంవత్సరాల నుంచి వంట గ్యాస్ బిల్లులు ఇవ్వక పోవటంతో తమ వేతనాల నుంచి వంట గ్యాస్‌ను తెచ్చుకుంటున్నార న్నారు. అంగన్వాడీ ఉద్యోగులపైన విపరీతమైన పని భారం పెరుగుతుందని, గత అనేక సంవత్సరాలుగా ఇచ్చేటటువంటి ఇంక్రిమెంట్లు, ఇన్చార్జ్ అలవెన్సులు, సెంటర్ మెయింటెనెన్స్ ఖర్చులు కూడా చెల్లించదని సెంటర్ మెయింటెనెన్స్ ఖర్చులు కూడా ఇవ్వటం లేదన్నారు. అదేవిధంగా అనేక సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు, ఆయా పోస్టులు భర్తీ చేయకపో వడంతో ఉద్యోగులపై పని భారం పెరుగు తుందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, నాయకులు, వాణి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి : కలెక్టర్


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్ల మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్ల ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (101) ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయపై రాజకీయాలు తగదు

- కాంగ్రెస్, బీజేపీ నాయకులు సమన్వయంతో సకాలంలో విద్యాలయం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్


మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేశ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్, బిజెపి నవోదయ విద్యాలయం ఏర్పాటుపై రాజకీయాలు చేయడం తగదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాందేవ్‌వాడలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం నూతన నవోదయ విద్యాలయన్ని ఏర్పాటుకు జీవో ఇవ్వడం జరిగింది. కానీ అధికార కాంగ్రెస్ పార్టీ , బిజెపి రాజకీయాలు చేస్తూ ఈ జిల్లాకు వచ్చిన నవోదయ పాఠశాలలను ఏర్పాటు చేయకుండా ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు వచ్చిన నవోదయ పాఠశాలను ఏర్పాటుకు కాంగ్రెస్ బిజెపి సమన్వయంతో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా నవోదయ పాఠశాల ఏర్పాటు అయితే నలుమూలల జిల్లాల విద్యార్థులకు ఉపయోగపడుతుందని వెంటనే జాప్యం చేయొద్దని అన్నారు. నవోదయ పాఠశాల ఏర్పాటు అయితే ఈ జిల్లా ఎడ్యుకేషన్ హబ్ గా మారుతుందని అన్నారు. నవోదయ విద్యాలయం పై తత్సరం చేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, జిల్లా ఉపాధ్యక్షులు దినేష్, నగర అధ్యక్ష కార్యదర్శులు ఆజాద్, చక్రి, నాయకులు రాజు, వీణ, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ప్రవీణ్

వ్యవసాయంలో డ్రోన్‌తో స్వయం ఉపాధి

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని బినోల గ్రామంలో సాయినాథ్ వ్యవసాయ క్షేత్రంలో నిజామాబాద్ ఆత్మ ఆధ్వర్యంలో సోమవారం యువ రైతులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పథక సంచాలకులు (ఆత్మ) కెన్నత్ ప్రవీణ్ మాట్లాడుతూ యువ రైతులు ఆధునిక వ్యవసాయం వైపు దృష్టి సారించాలని అన్నారు. అందులో భాగంగా వ్యవసాయంలో డ్రోన్ వాడుతూ స్వయం ఉపాధిని పొందవచ్చుని సూచించారు. అనంతరం ఇఫ్కో వారి సహాయంతో రసాయన మందులను డ్రోన్ ద్వారా చల్లిన వరి క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో జిల్లా మేనేజర్ సాయి శివరామకృష్ణ, మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, ఆత్మ బీటీఎం భరత్ కుమార్, యువ రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com

అన్ని రంగాల్లో మహిళామణులు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

అన్నిరంగాల్లో మహిళలు ముందున్నారని తహసిల్దార్ వెంకట్రావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం ఇందల్‌వాయి తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ శైలజా, జూనియర్ అసిస్టెంట్ అనిత, అటెండర్లు విజయలక్ష్మి, అంజమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకట్రావు మాట్లాడుతూ.. నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని, మహిళా లేనిదే సమాజం లేదన్నారు. అనంతరం మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోహన్, సీనియర్ అసిస్టెంట్ గంగాప్రసాద్, జూనియర్ అసిస్టెంట్లు అనిత, బాలకృష్ణ, వంశీ రాజ్, చరణ్, సర్వేయర్ రంజిత్, రికార్డు అసిస్టెంట్ గణేష్, టైపిస్ట్ రాజేందర్, రాకేష్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపవాస దీక్ష పరులకు రంజాన్ తోఫాల పంపిణీ



నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం జాడిజమాల్పూర్ గ్రామంలో సోమవారం ప్రముఖ వ్యాపారవేత్త షేక్ హైమద్ హుస్సేన్ గ్రామంలోని రంజాన్ ఉపవాస దీక్షపరులకు నిత్యావసర సరుకులు (తోఫాలు) పంపిణీ చేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఆయన రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు చేస్తున్న నిరుపేద 50 ముస్లిం, మైనార్టీ కుటుంబాలకు పెద్దలు జాను బేగం చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ మైనార్టీ సోదరులు, షేక్ మజర్ అలీ, రాజ మియా, ఖరామత్, అక్తర్, షేర్‌ఖాన్, హుసేన్ ఖాన్, సుభాని, లాల్ హైమద్, అస్లం, మౌలానా అబ్దుల్ గని, షేర్ ఖాన్, పాష, బాబు ఖాన్, ఇమ్రాన్, హైమద్‌ఖాన్ తదితరులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదకరంగా ఫ్యూజ్ బాక్స్



ఓపెన్‌గా ఉన్న ఫ్యూజ్ బాక్స్

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని రాజీవ్‌నగర్ తాండ సమీపంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ చేతుకు అందేలా ఉండడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. దానికి సమీపంలోనే ఫ్యూజు బాక్స్ ఓపెన్‌గా ఉండడంతో అటువైపు వెళ్లేవారు పొరపాటున తగిలిన, పశువులు తగిలిన ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని, ఫ్యూజు బాక్స్ చేతికి అందకుండా ఎత్తున బిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్త్రీలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారు

- మండల విద్యాధికారి ఆంధ్రయ్య



ఉపాధ్యాయ మహిళలను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

స్త్రీలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని మండల విద్యాధికారి ఆంధ్రయ్య అన్నారు. సోమవారం మండలంలోని చౌట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ, స్త్రీ లేనిదే సృష్టి లేదన్నారు. స్త్రీలు అందరు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఇది ప్రతి ఒక్కరూ ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి పురుషుడి విజయం వెనక స్త్రీ ఉంటుందన్నారు. స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలుంటారని విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళ ఉపాధ్యాయులు టి.వర్ష, టి.శ్రీలత, డీజే అమృత, డీజే లతను పాఠశాల సిబ్బంది శాలువాలతో సత్కరించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు అంజయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ



విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

మండల పరిధిలోని చేపూర్ ఉన్నత పాఠశాల ఎస్సెస్సీ విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలోని 25 మంది ఎస్సెస్సీ విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు రజనీష్ కిరాడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థుల సౌకర్యార్థం రోటరీ తరఫున అందజేశామన్నారు. విద్యార్థులు బాగా చదివి 100శాతం ఉత్తీర్ణులై 10/10 సాధించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చేతన కుమారి మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసినందుకు రోటరీ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి రాస ఆనంద్, కోశాధికారి పి.శశిధర్, మాజీ అధ్యక్షులు పుష్పాకర్‌రావు, వి.లక్ష్మి నారాయణ, ఖాందేష్ సత్యం, తులసి కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్, గంగాధర్, సంగెం అశోక్, సౌడ రవి, చంద్రకళ, పి.డి.గంగాధర్, విక్రమ్, మనీష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనం కూల్చివేత

- త్వరలోనే నూతన భవన నిర్మాణం
- ఎంపిడిఓ అనంతరావు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని గన్నారం గ్రామంలో శిథిలావస్థకు చేరిన పంచాయతీ భవనాన్ని సోమవారం కూల్చివేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంత్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఆర్ఈజీఎస్‌లో నూతన భవన నిర్మాణానికి గానూ రూ.20 లక్షలు మంజూరు అయ్యాయని, పాత గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కూల్చివేత కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు.

త్వరలోనే నూతన పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ రాజ్‌కాంత్ రావు, పిఆర్ ఏఈ గంగాకిరణ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం రెడ్డి, తోట భూమేశ్వర్, నాయిని సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభించారు.. మూసేశారు

- తాళం వేసి ఉంటున్న ఎంపీడీవో కార్యాలయం
- అందుబాటులోకి తేవాలని కోరుతున్న మండల ప్రజలు



తాళం వేసి ఉన్న ఎంపీడీవో కార్యాలయం

నవతెలంగాణ-బోధన్

కొత్త మండలాల్లో మండల పంచాయతీరాజ్ పాలన ప్రారంభించడానికి ప్రభుత్వం గత నెల రోజుల క్రితం చర్యలు చేపట్టింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కొత్త మండలాలకు ఎంపీడీవోలను కేటాయించారు. అయితే బోధన్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన సాలూర మండలానికి నూతన ఎంపీడీఓగా శ్రీనివాస్‌ను నియమించారు. పనిలోపనిగా మండల పరిషత్ కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అంత వరకు బాగానే ఉన్నా ఆ తర్వాత మండల పరిషత్ కార్యాలయానికి ఎంపీడీఓ వచ్చింది లేదు. కార్యాలయం తెరిచిందీ లేదు. దాంతో కార్యాలయం ప్రారంభించినప్పటి నుంచి తాళం వేసి ఉండడంతో మండల ప్రజలు పనుల కోసం వస్తూ తిరిగిపోతున్నారు. ఇతర జిల్లాలో కొత్త మండలాలకు కార్యాలయాలు ప్రారంభించి, ఎంపీడీఓలను నియమించి పనులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. కానీ సాలూర మండలంలో కార్యాలయం మూసివేసి ఉండడం గమనార్హం. మండల ప్రజల సౌకర్యార్థం సాలూర ఎంపీడీఓ కార్యాలయాన్ని తెరిపించి ఎంపీడీఓ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సిద్దుల గుట్టపై ప్రత్యేక పూజలు

- 'పరమశివుడా' వీడియో ఆడియో క్యాసెట్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని సిద్దుల గుట్టపై భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ఆ సిద్దేశ్వరునికి విశేషంగా పూజలు చేశారు. భక్తులు దత్తాత్రేయ, దుర్గామాత, రామాలయం, అయ్యప్ప ఆలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. సిద్దిలగుట్టపైన శ్యాంప్రసాద్ నిర్మించిన నిన్నే నమ్ముకున్న పరమశివుడా వీడియో ఆడియో క్యాసెట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డి హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.సుమన్, బీసీ గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, హజారి, సతీష్, చరణ్‌రెడ్డి, జిమి రవి, సంధ్య, బట్టు శంకర్, శ్రీనివాస్, ప్రశాంత్‌గౌడ్, కొంతం మంజుల మురళి, అలిశెట్టి నరేష్, రామాగౌడ్, సిద్దలగుట్ట శివ సమితి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



గోప్యత పాటించడం వెనుక మతలబేంటి..?

- యూనివర్సిటీలో అక్రమ నియామకాలు రద్దు చేయాలి
- వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్
- వైస్ ఛాన్సలర్ చాంబర్ ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో వివిధ సబ్జెక్టు విభాగాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు అక్రమ పద్ధతుల్లో జరిగాయని.. వెంటనే ఆ నియామకాల్ని రద్దు చేసి మళ్లీ నోటిఫికేషన్‌ను విడుదల చేసి నియమ నిబంధనల పరంగా నియామకం చేపట్టాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చాంబర్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్క గణేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం, ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షులు శివ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 24న తెలుగు, ఇంగ్లీష్, ఫార్మా స్యూటికల్ కెమిస్ట్రీ, సోషల్ వర్క్ డిపార్ట్మెంట్లో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం నోటిఫికేషన్‌ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ద్వారా విడుదల చేశారన్నారు. కానీ ఈ నోటిఫికేషన్ వారి డిపార్ట్మెంట్ నోటీసు బోర్డు మీద తప్ప పత్రిక ప్రకటన ఇవ్వకుండా గోప్యంగా ఉంచడం దుర్మార్గమన్నారు. పాఠశాల స్థాయిలో కూడా ఎటువంటి చిన్న నియామకం జరిగిన పత్రిక ప్రకటన ఇస్తారని.. యూనివర్సిటీలో ఫ్యాకల్టీ రిక్రూమెంట్ జరుగుతున్న విషయం ఎవరికీ తెలియకుండా తమకు కావలసిన వారికి మాత్రమే ఇచ్చే విధంగా దొంగచాటున నియామకం చేపట్టడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఈ నియామకాలను రద్దుచేసి మరల నోటిఫికేషన్ విడుదల చేసి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు అందే విధంగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు చరణ్, రాజు, ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కో కన్వీనర్ సంజయ్, చందు, నవీన్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ నాయకులు అజయ్, రాజేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పొలంబాట పట్టిన విద్యుత్‌శాఖ అధికారులు

- నాణ్యమైన కెపాసిటర్లను రైతులు వినియోగించుకోవాలి
- విద్యాశాఖ బోధన్ డీఈ మహమ్మద్ ప్రవక్త హైమద్



మాట్లాడుతున్న విద్యుత్‌శాఖ అధికారులు

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామ శివారులో విద్యుత్ శాఖ అధికారులు సోమవారం పొలం బాట పట్టారు. పంట పొలాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను అధికారులు గమనించారు. ఈ సందర్భంగా డి.ఈ మహమ్మద్ ప్రవక్త అహ్మద్ మాట్లాడారు.. ట్రాన్స్‌ఫార్మర్ల వాడకాలపై, రైతులకు అవగాహన కల్పించారు. బోరు మోటర్లు కలిగి ఉన్న రైతులు నాణ్యమైన విద్యుత్ తీగలను, పరికరాలను వాడాలన్నారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలను అందజేశారు. కార్యక్రమంలో ఏడిఏ ప్రభాకర్, ఏఈ కిషోర్‌రెడ్డి, స్థానిక గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

తానాకాలన్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని తానాకాలన్‌లో విద్యుత్‌శాఖ అధికారులు గ్రామంలో మూడు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు సోమవారం ఏర్పాటు చేశారు. 100కేవీఏ, 63 కెవిఏ, 25 కెవిఏ ట్రాన్స్‌ఫార్మర్లను బిగించారు. వేసవికాలం దృష్ట్యా గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో ఉండే సమస్యలను అధిగమించేందుకు గానూ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ ప్రభాకర్, డిఈ మమ్మద్ ముక్తార్, ఏఈ కిషోర్‌రెడ్డి, స్థానిక గ్రామ పెద్దలు తదితరులున్నారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

- ఎడపల్లి తాజా మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్

నవతెలంగాణ-ఎడపల్లి

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎడపల్లి తాజా మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సామాజిక సేవకుడు అధ్యక్షులు డల్లా సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సావిత్రిబాయి పూలే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు సోమవారం వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. బాల్కొండ, చిట్టాపూర్ గ్రామాలను సందర్శించి అక్కడ రైతులు వేసిన పలురకాల వరి, జొన్న, ఇతరాత్ర పంటలను విద్యార్థులు పరిశీలించారు. 3, 4, 5 తరగతులకు చెందిన 150 మంది విద్యార్థిని, విద్యార్థులు రైతుల వద్దకు వెళ్లి పంటలను ఏవిధంగా పండిస్తారో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భానుచందర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీకి సంబంధించిన చెక్కులను మారుతి నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో నుడా చైర్మన్ కేశవేణు ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, మాజీ కార్పొరేటర్ శివ చరణ్, బాలకిషన్, అబ్దుల్ ఎజాజ్, కరీముద్దీన్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను

రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాతున్న సంఘం గ్రామ సొసైటీ చైర్మన్ ముత్తారెడ్డి

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంగం గ్రామ సొసైటీ చైర్మన్ ముత్తారెడ్డి అన్నారు. సోమవారం సంగం గ్రామంలోని రైతు వేదికలో సొసైటీ మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అభివృద్ధి చెందడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని వాటిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఏదైనా సమస్యలపై సందేహాలుంటే వ్యవసాయ శాఖ అధికారులు గాని, సహకార రంగ అధికారులను గాని వారికి సమస్యలను వివరించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం సహకార సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన లావాదేవీలను వివరించారు. శిథిలావస్థకు చేరిన పాత గోదామును తొలగించి నూతన గోదాం నిర్మాణానికి సంఘం సభ్యులు తీర్మానించారు. అలాగే దీర్ఘకాలికంగా బకాయిలు ఉన్న సభ్యుల నుంచి రుణాల వసూలుకు నోటీసులు అందజేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో అశోక్ కుమార్, డైరెక్టర్లు కిరణ్ బాబు, సాయిలు, రాములు, విఠ్ఠల్‌రెడ్డి, బాలు, నాగమణి, సిరాజుద్దీన్, శ్రీనివాసరావు, లక్ష్మయ్య, లక్ష్మి, గోపి పాల్గొన్నారు.

హిజ్రాల ఆగడాలపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో హిజ్రాల ఆగడాలపై సోమవారం స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భోగ రామస్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, పలువురు యువకులు కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్‌రెడ్డిని కలిసి హిజ్రాల ఆగడాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఇటీవల మండల కేంద్రంలో ఏ శుభకార్యం జరిగిన, పండుగలు, ఇంట్లో పెళ్లిళ్లకు, షాప్ ఓపెనింగ్ తదితర కార్యక్రమాల వద్దకు హిజ్రాలు వచ్చి పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. డబ్బులు ఇచ్చేందుకు నిరాకరిస్తే గొడవలకు దిగుతున్నారని వివరించారు. కార్యక్రమం జరిగే ప్రదేశంలో న్యూసెన్స్ చేసి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు హిజ్రాల ఆగడాలు ఎక్కువవడంతో పలువురు ఈ విషయాన్ని స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఐ అనిల్ రెడ్డికి ఈ విషయమై ఫిర్యాదు చేశారు. ఈ సమస్యపై ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు హామీనిచ్చారు. ఇకముందు ఎవరైనా హిజ్రాలు పండుగలకు గానీ, మన ఇంట్లో పెళ్లిళ్ల వద్దకు వచ్చి ఏదైనా ఇబ్బంది పెడితే 8712659770, 8712659868 నెంబర్లకు ఫోన్ చేయాలని గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు భోగ రామస్వామి గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సున్నం మోహన్, బుచ్చి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో అమ్మ ఒడి



నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ అధికారి దివ్య గర్భిణీ స్త్రీలు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యుల సలహాలు సూచనలు పాటించి మందులు వాడాలని, పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటరమణ, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

స్కూళ్లో స్వయం పాలన



నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ తెలిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పినట్టు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా ఉపాధ్యాయనీలకు, మధ్యాహ్న భోజన నిర్వహకులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, శివనంద, లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల్లో

విద్యావ్యాప్తికి సావిత్రిబాయి పూలే కృషి

నవతెలంగాణ-కామారెడ్డి/మద్నూర్

సమాజంలో అసమానతల మీద అలు పెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల్లో విద్యావ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మహిళా చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే అని పలువురు కొనియాడారు. సోమవారం ఆమె వర్థంతి పురస్కరించుకొని నివాళి అర్పించారు.

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సావిత్రమ్మ పూలే 128వ వర్ధంతిని పురస్కరించుకొని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సావిత్రమ్మ పూలే విగ్రహానికి బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు జబ్బర్ నాయక్, వడ్ల సాయి కృష్ణ లు పూలమాలవేసి నివాళులర్పించారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో..

బీసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ముందు ఉన్న సావిత్రిబాయి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళా విద్యాభివృద్ధికి నిరంతరం ఎనలేని కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. ఆ రోజుల్లో ఆడవాళ్లకు చదువు అవసరం లేదు అనే నిరంకుశ ధోరణిలో ఉన్న సమాజానికి చదువు అవసరం అని చాటి చెప్తూ, ఎన్నో అవమానాలు ఎదుర్కొని వాటిని అధిగమించి తన భర్త జ్యోతిబాపూలే సాయంతో మహిళల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి చదువు ని పరిచయం చేసిన సామాజిక ఉద్యమకారిని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, బి సి సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు, ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర కార్యదర్శి,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో బిఎల్ఎఫ్ నాయకుల నివాళి



మద్నూర్‌లో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మద్నూర్ : మద్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

18న సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

ఈ నెల 18న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలనీ కామారెడ్డి జిల్లా గిరిజన నాయకులు సురేందర్ రాథోడ్ కోరారు. సోమవారం ఆర్డీఓ ప్రభాకర్‌ను వేడుకలకు రావాలని ఆహ్వానం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఈ నెల 18వ తేదీన లింగంపేట్ మండలంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి గిరిజన నాయకులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వినోద్ నాయక్, లింభేష్ నాయక్, గోవింద్, పరశురామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన భాగవత అఖండ సప్తహ



పూజలు చేస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని మల్లూరు గ్రామంలో అఖండ హరినామ సప్తహ సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు శ్రౌతి మురళీధర శర్మ మాట్లాడుతూ.. ప్రతి ఏటా మల్లూరు గ్రామంలో ఫాల్గుణ శుద్ధ ఏకాదశి మొదలుకొని ఏడు రోజులు జరిగే ఈ హరినామ సప్త ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భజన మండలి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఫిర్యాదులు నిల్



దోమకొండ : ప్రజావాణిలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా.. ఫిర్యాదులు రాలేవని తహసీల్దార్ సంజయ్ రావు తెలిపారు. ప్రజలు రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం, ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమారు, ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గంలో విద్యాభివృద్ధి

- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.200 కోట్ల మంజూరు
- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్.. ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పిట్లం/మద్నూర్

జుక్కల్ నియోజకవర్గంలో విద్య అభివృద్ధికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణం కోసం రూ.200 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావు తన ఎన్నికల ప్రచారంలో వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గ ప్రాంతంలోని ప్రజలు విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని గ్రహించి నియోజకవర్గం ను ఎడ్యుకేషనల్ హబ్ గా రూపొందిస్తానని ఇచ్చిన హామీ మేరకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనాల నిర్మాణం కోసం కృషి చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



మద్నూర్ : ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు

మద్నూర్ : ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మద్నూర్ మండల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని మద్నూర్ మండలానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేయించడం దాని నిర్మాణానికి రూ.200 కోట్లు నిధులు మంజూరు చేయించడం, మీ కృషికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని మండల నాయకులు, ప్రజలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ ఆవరణంలో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ.. మండల అభివృద్ధితో పాటు జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు మండల ప్రజల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మండల కేంద్ర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు గిరిజనుల లెంగి హెూలీ వేడుకలు



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని సేవాలాల్ జగదాంబ మాత ఆలయం వద్ద బంజారా యువజన సంఘం ఆధ్వర్యంలో నేడు(మంగళవారం) గిరిజన సంస్కృతిక హెూలీ లెంగి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బంజారా యువజన సంఘం అధ్యక్షుడు బొట్టు మోతీరాం తెలిపారు. సోమవారమిక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని బంజారా సోదరులందరూ హెూలీ లేంగి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉద్యోగులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వివిధ తండాల పెద్దలు యువజన సంఘాల సభ్యులు అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ నాయక్, మాజీ సర్పంచులు దేవి సింగ్, ప్రేమ్, ఎస్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గా అధ్యక్షుడు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

అంబరీషుని గుట్టపై సీసీ రోడ్డుకు రూ.20 లక్షలు మంజూరు

నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అంబరీషిని గుట్టపైకి సీసీ రోడ్డును నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్టు ఆలయ కమిటీ చైర్మన్ సంగెం రాజిరెడ్డి తెలిపారు. మండలంలోని భూంపల్లి స్టేజి వద్దగల అంబరీషుని గుట్టపై సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంగెం రాజిరెడ్డి ఉపాధ్యక్షులు పడిగెల విట్టల్ రావు, పద్మాజి వాడి సహకార సంఘం అధ్యక్షులు గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దత్తు రావు, మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, సుంకరి రమేష్, మాజీ ఉపసర్పంచ్ పసుల సాయిలు, బాలచంద్రం, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సుంకర నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆలయ కమిటీ చైర్మన్ సంగెం రాజిరెడ్డి

కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



విద్యార్థులకు అట్టలు అందజేత

నవతెలంగాణ-గాంధారి

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని అప్పుడే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ఎంఈవో శ్రీహరి సూచించారు. గాంధారి మండలంలోని గండిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న 27 మంది విద్యార్థులకు మండల విద్యాధికారి శ్రీహరి అట్టలు, పెన్నులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటిస్తూ ప్రతి సబ్జెక్ట్ పై పట్టుదల తో పరీక్షకు సిద్ధం కావాలని అన్నారు. విద్యార్థులు ఎదగడానికి పదవ తరగతి తొలి మెట్టని విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష అట్టలు అందజేత



విద్యార్థులకు అట్టలు అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా సోమవారం పరీక్ష పట్టాలను నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నా రెడ్డి మోహన్ రెడ్డి అందజేశారు. మద్దికుంట, రామారెడ్డి, ఉప్పల్వాయి, రెడ్డిపేట్, గిద్ద, పోసానిపేట్ జిల్లా పరిషత్ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలను అందజేసినట్లు మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, కల్లూరి రగోతం రెడ్డి ,బండి ప్రవీణ్, పెండ్యాల నర్సారెడ్డి, దుంపల బాలరాజ్, నాగరాజు రెడ్డి, తోట నడిపి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని సోమరం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి సోమవారం తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొంది వచ్చిన కుటుంబాలకు చెందిన ఐదుగురికి 2.50 లక్షల విలువకలిగిన చెక్కులు అందజేసినట్టు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ నాయకులు బండారు సంజీవ్, సంతాజీ గారి సుధాకర్ రావు, మేకల రాజు, అఖిల్ రావు, రమేష్, చరణ్ రెడ్డి, దయాకర్, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సౌత్ క్యాంపస్‌లో

అక్రమ నియామకాలు రద్దు చేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ యూనివర్సిటీలో సౌత్ క్యాంపస్ మెయిన్ క్యాంపస్‌లలో వివిధ సబ్జెక్టు విభాగాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు అక్రమ పద్ధతులు జరిగినాయని వెంటనే ఆ నియమకాన్ని రద్దుచేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పిడిఎస్‌యు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం మాట్లాడారు. ఫిబ్రవరి 24న తెలుగు, ఇంగ్లీష్, ఫార్మాసిటికల్, సోషల్ వర్క్ డిపార్ట్మెంట్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు నోటిఫికేషన్ యూనివర్సిటీ రిజిస్టర్ ద్వారా విడుదల చేశారన్నారు. ఇట్టి నోటిఫికేషన్ వారి డిపార్ట్మెంట్ నోటీసు బోర్డు మీద తప్ప పత్రిక ప్రకటన ఇవ్వకుండా గోప్యంగా ఉంచడం దుర్మార్గమన్నారు.

విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ రిక్రూమెంట్ జరుగుతున్న విషయం ఎవరికీ తెలియకుండా తమకు కావలసిన వారికి మాత్రమే ఇచ్చే విధంగా దొంగ చాటున నియామకం చేపట్టడం సిగ్గుచేటన్నారు. వెంటనే ఇట్టి నియమకం రద్దుచేసి మరల నోటిఫికేషన్ విడుదల చేసి, పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసి, నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు అందే విధంగా భర్తీ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు తెలంగాణ యూనివర్సిటీ వీసీ, రిజిస్టర్లు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు దినేష్, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, జిల్లా నాయకులు శ్రీరామ్, వేణు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

పేద మహిళకు కుట్టు మిషన్ అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కు చెందిన మహిళకు కుట్టు మిషన్ అవసరమని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ఆర్యవైశ్య నాయకులు వందనపు శైలేష్ గుప్తా ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మనుగుల కుమారి కి కుట్టుమిషన్ ను హైదరాబాద్ లో అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ఆర్థిక స్వాలంబనతోనే సాధ్యమవుతుందని, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధి మార్గాలతో ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు.

4
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | మార్చి 11, 2025 | www.navatelangana.com

ఇందిరమ్మ ఇళ్ల నమూనా మ్యాపింగ్

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని ముల్లంగి (బి) గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అధికారులు మ్యాపింగ్ సోమవారం చేశారు. ఈ సందర్భంగా పైలెట్ గ్రామంగా ముల్లంగి గ్రామాన్ని మండలంలో ఎంపిక చేశారు. గృహ నిర్మాణ అధికారి పిడి ప్రభు, ఏఈ సత్యనారాయణ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం గ్రామంలో మ్యాపింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, కార్యదర్శులు రామగౌడ్, రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.


మ్యాపింగ్ చేస్తున్న అధికారులు

జలాల్‌పూర్‌లో కృష్ణమల్లన్న విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-వర్ని

మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణ మల్లన్న మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సురేష్‌బాబా, సి.హెచ్.గంగారాం, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గంగారాం, రంజ్యానాయక్, గోవర్ధన్, వెలగపూడి గోపాల్, లక్ష్మపూర్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

వడ్డీ వ్యాపారి వేధింపులకు యువకుడి బలి

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్ జిల్లాలో వడ్డీ వ్యాపారుల వేధింపులు భరించలేక ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. రూ.40,000 అప్పు తీసుకోవడంతో రూ.80000 కట్టాలని వేధించినందుకు అప్పు తీర్చే దారి లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలోని సిరికొండ మండలం ముషీర్‌నగర్‌లో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి కుటుంబీకుల వివరాలు ఇలా ఉన్నాయి.. ముషీర్‌నగర్‌కు చెందిన మనోహర్ అనే వ్యక్తి గత కొద్దికాలంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన అవసర నిమిత్తం నగరంలోని నాందేవ్‌వాడకు చెందిన జ్యోతి అనే మహిళ వద్ద ఆరు నెలల క్రితం రూ.40 వేలు అప్పుగా తీసుకున్నాడు. అసలు రూ.40000 వడ్డీతో కలిపి రూ.80 వేలు చెల్లించాలని మనోహర్ పైన గత కొద్ది కాలంగా ఇంటికి వెళ్లి జ్యోతి మనషులు బెదిరిస్తున్నారు. అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ తీసుకువెళ్లడంతో తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని చికిత్స కోసం జిల్లా ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు.

బాబాపూర్‌ను సందర్శించిన ఎంపీడీవో


మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని బాబాపూర్ గ్రామాన్ని ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఏఈ ఇంద్రా అమూల్య సోమవారం సందర్శించారు. గ్రామంలో 3 ఓహెచ్ఎస్ఆర్‌లు, బోర్‌వెల్‌ను పరిశీలించారు. గ్రామంలో రిపేర్‌లో ఉన్న మోటర్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని, నిరుపయోగంగా ఉన్న బోర్లలో మోటర్లు బిగించాలని ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అలసత్వం వహించవద్దని సూచించారు. మిషన్ భగీరథ నీరును గ్రామంలో అందుబాటులో గల నీటి వనరులతో నీరు అందించాలని కోరారు. నల్లకు మోటర్ బిగించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగుల సంతోష్ కుమార్, ఏఈ ఇంద్రా అమూల్య, మిషన్ భగీరథ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో అన్నీ అవకతవకలే


రికార్డులను పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ సాయగౌడ్

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గ్రామీణ ఉపాధిహామీలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఆర్‌డీఏ సాయగౌడ్ పాల్గొన్నారు. వివిధ గ్రామాల సామాజిక తనిఖీని గ్రామ పంచాయతీల వారీగా పరిశీలించారు. అందులో ప్రతి గ్రామంలో పనులు చేయకుండానే హాజర్లు వేసిన వైనం బయటకు వచ్చింది. అంతే కాకుండా గుత్ప గ్రామంలో మృతి చెందిన వ్యక్తి పేరుపై హాజరు వేసి డబ్బులు లేపినట్లు తేలింది. గ్రామాల్లో హరితహారం మొక్కలు నాటింది ఎక్కువగా చూపించారు. కానీ తక్కువగా ఉన్నట్లు సామాజిక తనిఖీలో తేలింది. అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ లక్ష్మారెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ ఓంకార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల విరాళం


తపస్వి స్వచ్ఛంద సంస్థలో పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మామిడిపల్లి తపస్వి స్వచ్ఛంద సంస్థలో మున్సిపల్ కమిషనర్ రాజు కుమార్తె వెర్నికా పుట్టిన రోజును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్వి సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్‌లోని పిల్లలకు నిత్యావసర సరుకులను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. తపస్వి సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఒక స్వచ్ఛంద సంస్థ అని, ఇది మానవహితం సమాజంలోని వ్యక్తుల మొత్తం అభివృద్ధికి కృషి చేస్తుందని వివరించారు. పిల్లల సంక్షేమం కోసం అనేక సేవలను అందిస్తూ, వెర్నికాలాంటి ఉదార హృదయుల సహాయంపై ఆధారపడుతుందన్నారు. వెర్నికా అందించిన విలువైన సహాయానికి సంస్థ కృతజ్ఞతతో ఉంది. వ్యక్తిగత చర్యలు సమాజంపై కలిగించే సానుకూల ప్రభావానికి ఆమె సందర్శన ఓ అద్భుతమైన ఉదాహరణని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 95 ఫిర్యాదులు

- ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యే వరకూ

అన్నీ ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలి

- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలుచోట్ల నిరసనలు

నవతెలంగాణ-రెంజల్/ఆర్మూర్

ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యేంతవరకు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్టు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లస్మిగారి భూమయ్య స్పష్టం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కిన్నెర మోహన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపడతామని ప్రకటించారని, అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేంతవరకు నిరసన కార్యక్రమాలను ఇలాగే కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి, ఎమ్మెస్పీ పి.నాయకులు జాదవ్ ఫకీరా నాయక్, బండారి భూమన్న, బంటు సాయిలు, బండారి సాయిలు, బొమ్మ పోశెట్టి, బొమ్మ వడ్డెన్న, డప్పు గంగారాం, బండారి అశోక్, తాడేం అబ్బయ్య, బండారి రాములు, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్: నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆర్మూర్: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తరువాతనే అన్ని ఉద్యోగ నియామకాలను చేపట్టాలని సోమవారం పట్టణ తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి మైలారం బాలు మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట భద్ధత కల్పించకుండా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేయడం ఆపాలని, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీప్రకారం అన్ని నియామకాల్లో వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా మాదిగ నిరుద్యోగులు వర్గీకరణ లేక నష్టపోయారని అన్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను ఎస్సీ వర్గీకరణ అమలు పరచకుండా ఫలితాలను విడుదల చేయడం వల్ల మాదిగలకు నిరుద్యోగులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి గ్రూప్స్ ఉద్యోగాలలో మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మాదిగల మీద కపట ప్రేమ ఆపి తక్షణమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్ట భద్ధత తెచ్చి మాదిగల పట్ల నిజమైన ప్రేమను చూపాలని చమత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్యామ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మైలారం రాము మాదిగ, మాదిగ మహాసేన నియోజకవర్గ అధ్యక్షులు పొన్నాల చంద్ర శేఖర్, ఎంపీఎస్ నాయకులు సుద్దపల్లి మార్క్, నాగం ప్రదీప్, మండల ప్రధాన కార్యదర్శి నుతూపల్లి సంతోష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంకెపల్లి విప్లవ్, ఎడపల్లి సంతోష్, మచ్చర్ల సునీల్, తరుణ్, బన్నీ, అజయ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 417మంది విద్యార్థులు గైర్హాజరు

- ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృందాల తనిఖీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. మొత్తం 417 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. జిల్లాలో మొత్తం 16,297 మంది విద్యార్థులకు గానూ 15,880 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 97.4 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం నుంచి విశ్వేశ్వర్ బృందం పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గానూ 51 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లు, హైపవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణ చేశారని జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని ఆర్యనగర్, వినాయక్‌నగర్, ఎస్సార్ జూనియర్ కళాశాలలు, డిచ్‌పల్లి మోడల్ జూనియర్ కళాశాల, డిచ్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిచ్‌పల్లిలోని ఎస్విఆర్ జూనియర్ కళాశాలను, ధర్మారంలోని సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల, వెక్టార్ జూనియర్ కళాశాలను తనిఖీ చేసి సమీక్షించారు. హైపవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 7 జూనియర్ కళాశాలలు, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయుద్దీన్ అస్లాం, కనకమహాలక్ష్మి 9 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ, యమున బృందం 20 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

జీవవైవిధ్యం పరిరక్షణ, పచ్చని పుడమికై తోడ్పాటుపై కార్యశాల

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

స్థానిక గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో భౌతిక శాస్త్ర, వృక్షశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జీవవైవిధ్యం పరిరక్షణ, పచ్చని పుడమికై తోడ్పాటు అనే అంశంపై మంగళవారం ఒక రోజు కార్యశాల నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. డాక్టర్ పి.రామ్మోహన్ రెడ్డి ఈ కార్యశాలను స్వచ్ఛంద సంస్థ కౌన్సిల్ ఫర్‌గ్రీన్ రెవల్యూషన్, హైదరాబాద్ సౌజన్యంతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవవైవిధ్య పరిరక్షణ, కనుమరుగైన జాతుల గురించి జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హరి సర్వోత్తమన్ ప్రసంగించనున్నారు. అలాగే పునరుత్పాదక శక్తి వనరులపై ప్రజా పాలసీల ప్రముఖుడు డాక్టర్ దొంతి నరసింహారెడ్డి ప్రసంగించనున్నారు. విద్యార్థులు, సాధారణ ప్రజానీకం అందరూ ఈ కార్యశాలలో పాల్గొనాలని నిర్వాహకులు ఉమా కిరణ్, రామకృష్ణ తెలియజేశారు.

ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూనె జితేందర్, ఉపాధ్యక్షుడిగా పథ్వీరాజ్, కార్యదర్శిగా బార్కుంట రవి, కోశాధికారిగా అంబటి చంద్రంను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కూనె జితేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. నన్ను ఆదరించి ఓటు వేసి గెలిపించిన పాత్రికేయ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలు ఎందులోనూ తక్కువ కాదు

- ఉత్తమ సేవలందించిన మహిళలకు సన్మానం



మహిళలను సన్మానిస్తున్న మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-ఆర్మూర్

మహిళలు ఎందులోనూ తక్కువ కాదని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో ఉత్తమ సేవలందిస్తున్న పారిశుధ్య మహిళా కార్మికులను, మెప్మా ఆర్పీలను సన్మానించినట్లు తెలిపారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి సాధికారత సాధించాలని కోరారు. మహిళలు అన్ని రంగాల్లోనూ దూసుకెళ్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు తిరుమల, సమత తదితరులు పాల్గొన్నారు.

లిల్లీపుట్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులందరూ వివిధ రకాల సైన్స్‌కు సంబంధించిన వర్కింగ్ మోడల్స్ ప్రాజెక్ట్ చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రయాన్ 3 ఫైర్ అలారం అగ్రికల్చర్ స్టెప్స్ సైన్స్‌కు సంబంధించిన సైన్స్‌కు సంబంధించిన విషయాలను విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ముఖ్య అతిథిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా లిల్లీపుట్ పాఠశాలలోని విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ చక్కగా నిర్వహించారని ప్రతి ఒక్కరూ ఎంతో చక్కగా ప్రతి అంశాన్ని వివరించారని, ఇలా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం వలన విద్యార్థులలో మంచి అవగాహన పొందుతుందని తెలిపారు. ప్రతి ఏటా లిల్లీపుట్ పాఠశాల ప్రతి కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని విద్యార్థులందరూ ఎంతో చక్కగా వివరించారని తెలిపారు. సైన్స్ నిత్య జీవితంలో మనకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. తమ పాఠశాలలోని విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థుల ప్రదర్శన

కుటుంబం, సమాజం నుంచి స్త్రీ సాధికారత సాధించాలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ పి. సరిత

నవతెలంగాణ-భీంగల్ రూరల్

కుటుంబం, సమాజం నుంచి స్త్రీ సాధికారత సాధించాలని తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.సరిత తెలిపారు. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భీంగల్‌లోని కేజీబీవీ పాఠశాలలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ భీంగల్ మండల ప్రధాన కార్యదర్శి గట్టు ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ.. మహిళలు కుటుంబం సమాజం నుంచి సాధికారత సాధించాలని కుటుంబంలో తండ్రి భర్త ఆధిపత్యం ఉండవద్దని తెలిపారు. బిడ్డ మీద తండ్రి, భార్య మీద భర్త ఆధిపత్యంలో భాగంగానే వారి నిర్ణయాలను అమలు చేస్తున్నారని స్త్రీకి స్వేచ్ఛ సమానత్వం రావాలంటే పితృ స్వామ్య వ్యవస్థ పోవాలని అన్నారు. సమాజంలో ఉన్న మీడియా, విద్యాలయాలు రాజకీయాలలో జెండర్ వివక్షను రూపుమాపే విధానాలను సూచించడం లేదని దీనివల్ల పురుషాధిపత్య సమాజం మరింత బలపడుతున్నదని స్పష్టం అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాసరి పెంటన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కే ఓమాజి, స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి కే.సాలమన్, బహుజన నాయకులు శ్రీనివాస్, బహుజన కళాకారులు దామోదర్, స్పెషల్ ఆఫీసర్ అనురాధ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇనుప ముక్కలతో అమ్మప్రేమను తెలిపే ప్రతిరూపం

నవతెలంగాణ-ఏర్గట్ల



ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన కమ్మరి రాజారాం సతీష్ మార్చ్ 8 అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా తన కళను ప్రదర్శించాడు. ఇనుప ముక్కలను ఉపయోగించి మాతృ వాత్సల్యాన్ని తెలిపే విధంగా.. తల్లి తన బిడ్డను ఎత్తుకుని, బుట్టను పట్టుకుని, నడిచే విధంగా ఒక ప్రతిమను తయారుచేసి అందరిని అబ్బురపరిచాడు. తాను తయారు చేసిన ఇనుప విగ్రహాన్ని మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు సోమవారం జ్ఞాపికగా అందజేశారు. ఇదే సంవత్సరం జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా ఇనుప ముక్కలను ఉపయోగించి తుపాకీ రూపంలో ఒక నమూనాను తయారుచేసి స్థానిక ఎస్సైకి అందజేశారు.



గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభం

- తొలి విడతలో లబ్దిదారుల నమోదు

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు తొలి విడతలో లబ్దిదారుల ఇండ్లకు పంచాయతీ కార్యదర్శులు భూమిపూజ చేశారు. లబ్దిదారులకు చెందిన ఇండ్ల నమూనాను యాప్‌లో నమోదు చేశారు. చందూర్ మండలం ఘన్‌పూర్ గ్రామంలో లబ్దిదారుల ఇండ్లకు చెందిన వివరాలను సెక్రటరీ వనజ లత నమోదు చేసి ప్రారంభించారు.


ఇల్లు నిర్మాణానికి ముగ్గుపోసిన అధికారులు

భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాజంపేట్

రాజంపేట్ మండలం తలమడ్ల గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కళ్యాణ మండపం నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యేకు ముదిరాజ్ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమయ్య

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా 3వ మహాసభలను నిజామాబాద్ నగరంలోని రైస్‌మిల్ ఫీట్టర్ యూనియన్ ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాసభలో ముందుగా రైతు సంఘం జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమయ్య ఆవిష్కరించారు. అనంతరం మహాసభకు అడ్డికే రాజేశ్వర్, నల్ల గంగాధర్, వీఎన్.రాందాస్ అధ్యక్షత వహించారు. ముందుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. రైతాంగ ఉద్యమాలను నిజామాబాద్ జిల్లాలో బలోపేతం చేయాలని ఈ బలోపేతానికి సిపిఐ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, నిజామాబాద్‌లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని అన్నారు. ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు తెడ్డు పోశెట్టి మాట్లాడుతూ.. రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకోసం తెలంగాణ రాష్ట్ర మహాసభలు నిజామాబాద్‌లో నిర్వహిస్తున్నారని, కనుక ఆ మహాసభలను విజయవంతం చేయడానికి మనమంతా కృషి చేయాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొంబాయి గంగన్న, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి స్వరూప రాణి మాట్లాడారు. అనంతరం ముఖ్య అతిథిగా కంజర భూమయ్య మాట్లాడుతూ.. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ సర్కార్ అనేక కుట్రలు కుతంత్రాలు చేస్తూ గతంలో మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి 750 మంది రైతుల ప్రాణాలు బలిగొన్నదని, దొంగచాటుగా ఆర్డినెన్స్ పేరుతో వ్యవసాయ మార్కెట్ నూతన విధానాన్ని తీసుకొస్తున్నదని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా జాతీయస్థాయిలో ఎస్‌కేయం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నారని దేశవ్యాప్త పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లాలో 11 వ తేదీ నాడు ధర్నా కార్యక్రమం ఉంటుందని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులుగా వై.రాజారెడ్డి, అడ్డికే రాజేశ్వర్‌ను ఎన్నుకున్నారు. 9 మందితో ఆఫీస్ బేరర్స్, 21 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.


మాట్లాడుతున్న కంజర భూమయ్య

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక


ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-రామారెడ్డి

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఫుట్‌బాల్ పోటీలకు రామారెడ్డి మండల విద్యార్థులు ఎంపికయ్యారు. మార్చ్ 10న నిర్వహించిన పోటీల్లో బాలుర విభాగం నుండి కే నితీష్, బి నిశాంత్, టి వికాస్, బాలికల నుండి బి సంజన, జి దీక్ష ప్రతిబ కనబరిచి వీరు.. మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తి లో నిర్వహించే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు హెచ్‌ఎం సురేష్ బాబు తెలిపారు. మార్చ్ 14,15,16 తేదీల్లో పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదుల్ నిల్

నవతెలంగాణ-తాడ్వాయి

తహసిల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా వాణిలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తహసిల్దార్ రహీ ముద్దీన్ తెలిపారు. ఉదయం పదిన్నర గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ, మండల పంచాయతీ అధికారి సవిత రెడ్డి, విద్యాశాఖ అధికారి రా మస్వామి, వ్యవసాయ శాఖ అధికారి నరసింహులు, పశువైద్యాధికారి డాక్టర్ రమేష్, విద్యుత్ శాఖ, ఐసిడిఎస్, ఐకెపి, ఆర్డబ్ల్యూఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంటలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ 10 లక్షల విలువ గల సిసి రోడ్లను జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, నాయకులు బండి ప్రవీణ్, రగోతం రెడ్డి, పెండ్యాల నర్సారెడ్డి, తోట లింగం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్ లైన్ మరమ్మతులు


మరమ్మతు పనులు చేపడుతున్న సిబ్బంది

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి, బస్వాపూర్ గ్రామాలలో మంచినీటి పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు పంచాయతీ కార్యదర్శులు లక్ష్మి, దయాకర్ రెడ్డి పంచాయతీ సిబ్బంది చేత చేపట్టారు. గ్రామాలలో నీటి సమస్యలను గుర్తించి సమస్య పరిష్కరించడానికి నూతన పైప్ లైన్ వేసి నీటి సమస్యను పరిష్కరించారు. తిప్పాపూర్ గ్రామంలో పారిశుద్ధ పనులు పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డి పేట గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతన గంగమ్మ దేవి ఆలయంలో గంగ మాత విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. సంఘం సభ్యులు గజమాలతో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘ సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయాన్ని త్వరగా ఏర్పాటు చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో నవోదయ విద్యాలయాన్ని తొందరగా ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిరణ్‌కు పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో నవోదయ విద్యాలయం మంజూరైన గాని ఇప్పటివరకు స్థల సేకరణ పూర్తి చేయలేదని, కాంగ్రెస్ బీజేపీ పార్టీలు నవోదయ విద్యాలయంపై రాజకీయం చేస్తూ ఓపెన్ చేయకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. గ్రామీణ పేద విద్యార్థులకు అందుబాటులోకి వచ్చే స్కూల్స్‌ను అడ్డుకోవటాన్ని పిడిఎస్‌యూగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎటువంటి తగాదాలు లేని ప్రభుత్వ భూమిని వెంటనే ఎంపిక చేయాలని, ప్రభుత్వ భూమిని ఎంపిక చేసేవరకూ రెంటు బిల్డింగ్‌లో క్లాసులు ప్రారంభించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఎంపీ అరవింద్ ఈ విద్యా సంవత్సరమే క్లాసులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు దేవిక, సాయికిరణ్, నిఖిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆర్మూర్

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక, కార్పొరేటర్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవారం పిలుపునిచ్చారు. సోమవారం అఖిల భారత ఐక్య రైతు సంఘం కార్యవర్గం కామ్రేడ్ కుమార్ నారాయణ భవన్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవారం మాట్లాడుతూ.. నిండు పార్లమెంట్లో రైతాంగ ఉద్యమానికి తలవొగ్గి భారత రైతాంగానికి క్షమాపణ చెప్పి.. రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నట్టేట ముంచిన మోడీ సర్కార్‌ను నిలదీయాలని భారత రైతాంగానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేటి ధర్నా చౌక్ దగ్గర జరిగే రైతుల ధర్నాలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఏఐయుకేఎస్ నాయకులు గంగారం, కిషన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆలయాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. సోమవారం ఇందల్‌వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ.. మహిళా సంఘం భవనం ప్రహరీ గోడ, ఆలయాభివృద్ధికి, రహదారులను డబుల్ చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, చిన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, బోర్వేల్ రాజేందర్ రెడ్డి, తిమ్మాజి నరేష్, కాంగ్రెస్ నాయకులు తోట ప్రకాష్, కొత్త చిన్న గంగాధర్, బాకారం శ్రీకాంత్, గంగాధర్, హరీష్‌గౌడ్, నర్సయ్య, లింబాద్రి, భూమన్న తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పలువురు

నిరుపేదల స్థలాలు అమ్మకం

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని కుప్కాల్ గ్రామంలో మాజీ సర్పంచ్ పెండ్యాల బొర్రన్న హయాంలో ప్రభుత్వం ద్వారా సుమారు 87మందికి ఇండ్ల స్థలాలు మంజూరైయ్యాయి. అందులో దాదాపు పది ప్లాట్లు నిరుపేదల స్థలాలు వారికి తెలవకుండా ఓ వ్యక్తి అమ్ముకు న్నట్టు బాధితులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎదుట బాధితులు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. వారికి ప్రభుత్వం స్థలాలు అందజేసినట్టు పట్టాలున్నప్పటికీ తాము ఇల్లు కట్టుకుందామంటే ప్లాట్ లేకుండా చేశాడని.. ఎవరైనా వెళ్లి అడిగితే ఉన్నవి చూపిస్తానని అంటున్నాడే తప్ప వారికి స్థలం చూపించడం లేదని అన్నారు. ఈ విషయమై ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. అంతేకాకుండా దేవాలయ భూమి సుమారు 5 ఎకరాల 15 గంటలను ఇతరులకు అమ్ముకొని సొంతంగా ఇల్లు కట్టుకున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో బాధితులు కె.రాజేందర్, ఎం.చందు, టి.లక్ష్మి, సంపంగి లక్ష్మి, భూదేవి, ఎర్రోళ్ల గంగా నర్సు తదితరులు పాల్గొన్నారు.


పట్టాలు చూపుతున్న బాధితులు

గిరిరాజ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వుమెన్స్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.రాంమోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెండర్స్ బేస్డ్ వయోలెన్స్ అవేర్నెస్ అండ్ ప్రివెన్షన్ అనే అంశంపై అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా వెల్ఫేర్ అధికారి రసూల్ బీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులకు సమాజంపై ఉన్న అసమానతలపై, లింగ వివక్ష, బాల్య వివాహాలు అనే అంశాలపై వివరించారు. విద్యార్థులు తమకున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, వివిధ శాఖల అధ్యక్షులు భరత్ రాజ్, గంగాధర్, రాజేష్, దండుస్వామి, డబ్ల్యూఈసీ సమన్వయకర్త నహీదా బేగం, సభ్యులు రజిత, తబస్సుం, డా.ఉమాకిరణ్, అనసూయ, రజిత, ప్రతిభ, అధ్యాపకులు పాల్గొన్నారు.


మహిళా దినోత్సవంలో పాల్గొన్న పలువురు మహిళలు

పాఠశాలకు కంప్యూటర్లు వితరణ


వితరణ చేసిన కంప్యూటర్లతో విద్యార్థులకు తరగతులు

నవతెలంగాణ-బాల్కొండ

ప్రముఖ పారిశ్రామికవేత్త, చిట్టాపూర్ వాసి విద్యాదాత' క్రీడాదాత, వసంత టూల్స్, క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏనుగు దయానంద రెడ్డి సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆక్టివిటీ కింద గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి తన దాతృత్వం చాటుతున్నారు. తాను చదువుకున్న ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల కోసం ఐదు కంప్యూటర్లను, ఒక ప్రింటర్ దానితోపాటు ఒక నెట్వర్క్ కేబుల్, నెట్వర్క్ స్విచ్, ఉపాధ్యాయులకు 25 ఎస్ టైప్ కుర్చీలను వితరణ చేశారు. దయానంద రెడ్డి చూపిన దాతృత్వానికి, మౌలిక వసతుల రూప కల్పనలో కీలకపాత్ర వహించిన పాఠశాల పిడి రాజకుమార్, చిట్టాపూర్ మాజీ సర్పంచ్ న్యావనంది గణేష్‌కి మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

రామన్నపేట గ్రామంలో సావిత్రమ్మ వర్ధంతి

నవతెలంగాణ-వేల్పూర్(ఆర్మూర్)

మండలంలోని రామన్నపేట్ గ్రామ మహిళా సంఘంలో సోమవారం విద్యాలతల్లి సావిత్రమ్మ 128వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుల చిత్రపటానికి మహిళా అధ్యక్షురాలు డి.కవిత పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండపురం లక్ష్మి, సుభద్ర, యమున, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లు, వ్యక్తిగత ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

అనధికార లే అవుట్లు, వ్యక్తిగత ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీ శాఖల అధికారులు, లే అవుట్లు యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2020 ఆగస్టు 31 నాటికి ముందే అనధికార లే అవుట్లలో 10 శాతం అమ్మకం జరిగి ఉన్నట్లయితే, మిగతా 90 శాతం ప్రస్తుతం క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. దీని కోసం ప్రభుత్వం 25 శాతం రిబేటు అవకాశం మార్చి 31, 2025 నాటి వరకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా వ్యక్తిగత ప్లాట్లకు కూడా రాయితీ వర్తిస్తుందని తెలిపారు. అభ్యంతరం లేని ప్లాట్లకు ఈ సౌకర్యం వర్తిస్తుందని వివరించారు. ప్రభుత్వ భూములు, వక్ఫ్‌బోర్డు, ఎండోమెంట్ భూములు, నీటి పారుదల శాఖ భూములు, సీలింగ్ భూములు, శిఖం భూములు, కోర్టు కేసులు ఉన్నటువంటి వాటికి ఈ అవకాశం వర్తించదని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి,జిల్లా రిజిస్ట్రార్ రమేష్‌రెడ్డి, జడ్పీ సీఈవో చందర్ నాయక్, పలు శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

అడ్వకేట్ చంద్రశేఖర్ ఆజాద్‌కు జెడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించాలి

- భీమ్ ఆర్మీ నిజామాబాద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

దళిత ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ గొంతు అయిన అడ్వకేట్ చంద్రశేఖర్ ఆజాద్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించాలని భీమ్ ఆర్మీ నిజామాబాద్ తరపున సోమవారం ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా దళిత వెనుకబడిన గిరిజన, మైనార్టీ వర్గాల పట్ల దాదాపు హత్యలు, అత్యాచారాలు, కుల వివక్ష కేసులు భయంకరంగా పెరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ భీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.